నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం | 19 మే 2025
పేజీలు 8






## మిద్దెవారి వివాహ వేడుకలో చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా ఆత్మకూరు,నేతాజీ నగర్ వాస్తవ్యులు మిద్దె అన్వరుల్లా దంపతుల కుమారుడు రాజంపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ ఆరీఫ్ భాష, నయీలా బతుల్ వివాహ రిసెప్షన్ కొండా గార్డెన్స్, ఆత్మకూరు నందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, ప్రతాప్ నాయుడు, తదితరు లు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహానాడును విజయవంతం చేయండి : కస్తూరి**

**కళాకారులకు ఒంటిమిట్ట దేవస్థానంలో వసతులు కరువు : ఇబ్బందుల్లో కళాకారులు**

2లో

# ఊహించని స్థాయిలో పతనమైన టమోటా ధరలు





- అప్పుల ఊబిలో కూరుకుపోయిన అన్నదాతలు
- గిట్టుబాటు ధరలేక రైతుల కష్టం నేలపాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

2లో

## జగన్ రాజు జలసిరికి అద్భుత ఫలితం

**-పుష్కలంగా నీరు -ధన్యవాదాలు జగన్ రాజు అంటున్న ప్రజలు**

**-జంగం పల్లి నీటి కటకటకు మోక్షం**



**సుండుపల్లి, మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న జలసిరి కార్యక్రమంలో భాగంగా సుండుపల్లి మండలంలో వేసిన బోర్లలో అద్భుతంగా నీళ్లు పడటంతో ధన్యవాదాలు జగన్ రాజు గారు అంటూ జంగం పల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం రాయవరం జంగంపల్లి నందు రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సహకారంతో తాగు నీటి బోరు ప్రారంభించగా ఆదివారం నీటి బోరు డ్రిల్లింగ్ చేయగా నీరు పుష్కలంగా పడటం జరిగినది. ఇన్నాళ్లు ఉన్న నీటి కటకట కు అడ్డు కట్ట పడడం తో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జంగంపల్లి గ్రామ ప్రజలు కూటమి ప్రభుత్వానికి మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుకి రాయవరం జంగంపల్లి మహిళలు మరియు గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేశారు. సుండుపల్లి ప్రాంతంతోపాటు ఇతర ప్రాంతాలలో కూడా పుష్కలంగా నీరు పడుతుండడం తో మరిన్ని గ్రామాలలో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలని జగన్ హన్ రాజు ఆదేశించారు.



## బ్రోకెన్ హార్ట్ సింద్రోమ్ పురుషులల్లోనే ఎక్కువ

**-'బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్' తో మహిళల కన్నా పురుషులకే అధిక మరణాలు**

**-పురుషుల్లో మరణాల రేటు 11.2%, మహిళల్లో ఇది 5.5%గా నమోదు**

**-టకోత్సుబో కార్డియోమయోపతీ లక్షణాలు గుండెపోటును పోలి ఉంటాయి**

**-తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి ఈ వ్యాధికి ప్రధాన కారణం**

**సాధారణంగా "బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్"గా పిలిచే టకోత్సుబో కార్డియోమయోపతీ విషయంలో ఓ కీలకమైన అంశం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, మరణాల రేటు మాత్రం పురుషుల్లోనే రెండు రెట్లకు పైగా అధికంగా ఉన్నట్లు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్లో ప్రచురితమైన ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ఈ పరిస్థితి వైద్య నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.**



**వీరబల్లి మేజర్ న్యూస్:**

2016 నుంచి 2020 మధ్యకాలంలో అమెరికాలోని వివిధ ఆసుపత్రుల్లో టకోత్సుబో కార్డియోమయోపతీ తో బాధపడుతూ చికిత్స పొందిన దాదాపు 2 లక్షల మంది రోగుల డేటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ విశ్లేషణలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్ల డయ్యాయి. మొత్తం కేసుల్లో 83 శాతం మహిళలే ఉన్నప్పటికీ, వ్యాధి తీవ్రత మరణాల రూపంలో పురు షుల్లో ఎక్కువగా కనిపించింది. పురుషుల్లో మరణాల రేటు 11.2 శాతంగా ఉండగా, మహిళల్లో ఇది 5.5 శాతంగా మాత్రమే నమోదైంది. మొత్తం మీద ఈ వ్యాధి కారణంగా మరణాల రేటు 6.5 శాతంగా ఉందని, ఐదేళ్ల అధ్యయన కాలంలో ఇందులో పెద్దగా మార్పు లేకపోవడం ఆందోళనకరమని నిపుణులు పేర్కొంటున్నారు.

**ఏమిటీ టకోత్సుబో కార్డియోమయోపతీ?**

టకోత్సులో కార్డియోమయోపతీ అనేది ఓ తాత్కాలిక గుండె జబ్బు, తీవ్రమైన మానసిక లేదా శారీరక ఒత్తిడికి గురైనప్పుడు ఇది సంభవిస్తుంది. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు గుం డెపోటును పోలి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇది నయం అయ్యే అవకాశం ఉన్నప్పటికీ, కొన్నిసార్లు ఇది కంజెషన్ వల్ల కలిగే గుండె వైఫల్యం,

మిగతా 2లో

## 1న శ్రీశ్రీశ్రీ దండువారు ఎల్లమ్మ తిరుణాల మహోత్సవం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం వైయస్ పాలెం గ్రామం కుంట్ల ముందర పల్లి తూర్పు భాగాన వెలసిన శ్రీ దండువారు ఎల్లమ్మ తిరుణాల మే నెల 30 తారీఖు నుండి జూన్ 1వ తారీకు వరకు అంగరంగ వైభవంగా జరుగునని గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే తిరుణాల మహోత్సవంలో భాగంగా 30వ తేదీ శుక్రవారం ఉదయం గణపతి పూజ కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థప్రసాదాలు రాత్రికి ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతాయని అనంతరం 31వ తేదీ శనివారం రోజు అభిషేకం కుంకుమార్చన మంగళహారతి తీర్థప్రసాదాలు పుట్ట పూజించుట, పుట్ట బంగారు తెచ్చుట, అమ్మవారు ఒళ్లోకి వచ్చి భక్తుల కోరికలు తీర్చుట మొదలగు కార్యక్రమాలు జరుగుతాయని ఒకటవ తేదీ ఆదివారం రోజు ఉదయం పొంగుపాలు, కనక తొక్కుట, బోనాలు పట్టుట అను కార్యక్రమాలతోపాటు రాత్రికి రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో మేళతాళాలతో చెక్కభజనలతో అతి వైభవంగా చాందిమను తిరుగుతాయని కుంట్ల ముందర గ్రామస్తులు తెలిపారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై ముత్యాల శ్రీనివాసులు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం బైరాగుట్ట దగ్గర వాహనాలు తనిఖీ చేసి రికార్డు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాల రికార్డులను లైసెన్సును తప్పనిసరిగా రెండు తెచ్చుకోవాలని హెల్మెట్ ధరించకపోతే ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం ఉందని అలాగే వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు ముత్తు పానీయాలు సేవించి వాహనాలను నడపరాదని అలా వాహనాలు నడిపే సమయంలో మత్తు పానీయాలు సేవించిన ఎడల ప్రమాదాలు గురి అయ్యే ప్రమాదం ఉన్నదని ఎస్సై ముత్యాలు శ్రీనివాసులు తెలిపారు. మీరు వెంట హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెూంగార్డ్స్ శివయ్య,లక్ష్మయ్య, వెంకటేష్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్ పురుషులల్లోనే ఎక్కువ



**(మొదటి పేజీ తరువాయి)**కార్డియో జెనిక్ షాక్, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు. ఈ అధ్యయన రచయిత, అరిజోనా విశ్వవిద్యాల యం సార్వర్ హార్ట్ సెంటర్లో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు క్లినికల్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ అయిన డాక్టర్ ఎం. రెజా మొవహెద్ మాట్లాడుతూ. 'టకోత్సుబో కార్డియోమయోపతి వల్ల మరణాల రేటు ఐదేళ్ల అధ్యయన కాలంలో గణనీయమైన మార్పులు లేకుండా అధికంగా ఉండటం మమ్మల్ని ఆశ్చర్యప రిచింది. ఆసుపత్రిలో చేరిన వారిలో తీవ్ర సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయి" అని తెలిపారు. 'ఇలా మరణాల రేటు ఎక్కువగాబ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్ కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరి స్థితికి మెరుగైన చికిత్స, కొత్త వైద్య విధానాలను కనుగొనడానికి మరింత పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని ఇది సూచిస్తోంది" అని ఆయన వివరించారు.ఈ అధ్యయనం ప్రకారం, టకోత్సుబో కార్డియో మయోపతి బాధితుల్లో కంజెషన్ వల్ల కలిగే గుండె వైఫల్యం (35.9%), ఏట్రియల్ ఫిబ్రిలేషన్ (20.7%), 5 5 (6.6%), ?? (5.3%), ? ?? (3.4%) ?? ప్రధాన సమస్యలు కనిపించాయి. 61 ఏళ్లు పైబడిన వారిలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తు న్నప్పటికీ, 3145 ఏళ్ల వయసు వారితో పోలిస్తే 4660 ఏళ్ల మధ్య వయస్కులలో ఈ వ్యాధి 2.6 నుంచి 3.25 రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది.శ్వేతజాతీయులలో ఈ వ్యాధి రేటు అత్యధికంగా (0.16%) ఉండగా, స్థానిక అమెరికన్లు (0.13%),నల్లజాతీయులలో (0.07%) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. బాధితుల మధ్యస్థ గృహ ఆదాయం, ఆసుపత్రి పరిమాణం, ఆరోగ్య బీమా స్థితి వంటి సామాజిక ఆర్థిక అంశాలలో కూడా గణనీయ మైన వ్యత్యాసాలు ఉన్నట్లు విశ్లేషణలో తేలింది. పురుషులలో మరణాల రేటు అధికంగా ఉండ టానికి ఒత్తిడిని ఎదుర్కొనే విధానంలో తేడాలు,సామాజిక మద్దతు తక్కువగా ఉండటం వంటివి కారణాలు కావచ్చని నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ లింగ వ్యత్యాసాలను పరిష్కరించడానికి, వ్యాధిపై అవగాహన పెం చడానికి మరియు ప్రత్యేక చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఈ అధ్యయనం నొక్కి చెబుతోంది.

# ఊహించని స్థాయిలో పతనమైన టమోటో ధరలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వేసవిలో మదనపల్లి డివిజన్ పరిధిలో వేలాది ఎకరాలలో రైతులు టమోటా పంట సాగు చేస్తారు.ప్రతి ఏడాది ఎంతో కొంత గిట్టుబాటు ధర ఉండడంతో ఈ ఏడాది సైతం రేటు ఉంటుందనే కొండంత ఆశతో టమోటా పంటను సాగు చేశారు.అయితే టమోటా ధరలు గణనీయంగా పడిపోవడంతో కనీసం పెట్టుబడులు కూడా రాక పంట సాగుచేసిన రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకుపోయారు.కాయలను మార్కెట్టుకు తరలిస్తే కనీసం కూలీల డబ్బులు సైతం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక చేసేది లేక పండిన టమోటా పంటను కొందరు రైతులు పొలాల్లోనే వదిలేస్తుండగా..మరికొందరు పశువులకు మేతగా వేస్తున్నారు.మరికొందరు రైతులు ఆశగా మార్కెట్టుకు తీసుకెళ్లి ధరలు చూసి రోడ్డు పక్కన పారబోసి వస్తున్నారు.తంబళ్లపల్లి,మదనపల్లి నియోజకవర్గాలలో వేరుశెనగ తరువాత అత్యధికంగా రైతులు టమోటా పంటసాగు చేస్తారు.ప్రస్తుతం వందలాది ఎకరాల్లో టమోటా సాగులో ఉంది.గత ఏడాది చివరి వరకూ టమోటా ధరలు ఆశాజనకంగానే ఉన్నా ఆ తర్వాత తగ్గుతూ వచ్చాయి.ప్రస్తుతం మార్కెట్లో 30కిలోల బాక్స్ ధర కాయల నాణ్యతను బట్టి రూ.50 నుంచి రూ.150వరకూ ఉందని రైతన్నలు చెబుతున్నారు.దున్నకం నుంచి నారు,కూలీలు,మందులు,రవాణా అన్ని కలిపి ఎకరాకు సుమారు రూ.1.5లక్షల నుంచి 2.5లక్షల వరకూ పెట్టుబడి ఖర్చు వస్తోందని చెబుతున్నారు.ప్రస్తుతం టమోటాకు ధర లేకపోవడంతో కాయలు కోసి మార్కెట్టుకు తీసుకెళ్తే కూలీల డబ్బులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చాలామందికి వందల క్రేట్లలో టమోటాలు వస్తున్నాయి.అయితే కూలీలు పెట్టి పంటను పోయించి మార్కెట్టుకు తరలిస్తే అక్కడ ధరతో కాయలను కోసిన కూలీలకు పెట్టిన ఖర్చు కూడా రాదని ఆగ్రహించిన రైతు బాధతో కాయలను తీసుకువచ్చి రోడ్డు పక్కన పారబోస్తున్నారు.కాసుల వర్షం కురిపిస్తుందన్న టమోటా చివరకు కూలీల ఖర్చులు కూడా రాక అప్పులపాలు చేసిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ప్రభుత్వం స్పందించి టమోటా పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.ఇకపోతే మార్కెట్ నందు జాక్ పాట్ విధానం,10 శాతం కమిషనుతో మరింత నష్టపోతున్నారు.ఈ పరిస్థితులు రైతులకు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా మారాయన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు రైతుల కష్టాలను అధిష్టానం, అధికారులు దృష్టికి తీసుకెళ్లి పెట్టుబడి సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# టమోటా ధరల పతనంతో అప్పుల ఊబిలో అన్నదాతలు

### - మద్దతు ధరలు కల్పించి జాక్ పాట్ విధానాన్ని రద్దు చేయాలి
### - టమోటా రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి
### - యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కలిచెట్ల రెడ్డి గణేష్ వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** టమోటో ఎగుమతులలో ఆసియా ఖండంలోనే మదనపల్లి మార్కెటుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మదనపల్లి డివిజనులో టమోటా సాగుకు అనువైన వాతావరణ పరిస్థితులు నెలకొని ఉన్నాయి. సాగునీటి కొరతతో ఉద్యానవన పంటల సాగుకు రైతులు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో టమోటా సాగుకు ప్రాధాన్యత సంతరించుకుంది.వేసవిలో టమోటా సాగుకు మదనపల్లి డివిజన్లో అనువైన వాతావరణ పరిస్థితులతో పాటు మంచి దిగుబడులు వస్తాయి.ఇందుకుగాను ఒక ఎకరం తీగ టమోటా పంట సాగుకు రెండు నుంచి రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టాల్సి ఉంది.టమోటా సాగులో మాత్రమే రైతులు గిట్టుబాటు ధరలు లభిస్తాయన్న విశ్వాసంతో పెద్దఎత్తున పంట సాగు జరుగుతుంది.అయితే ఈ ఏడాది రైతుల ఆశలు అడియాశలుగా మారాయి.గిట్టుబాటు ధరలు రాక మద్దతు ధరలు లేక పెట్టుబడులు రాబట్టుకోలేని దయనీయ పరిస్థితుల్లో రైతులు అల్లాడుతున్నారు. ఈ పరిస్థితులపై యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కలిచెట్ల రెడ్డి గణేష్ తీవ్రంగా స్పందించారు.ధరలు పెరిగినప్పుడు వెంటనే స్పందించే పాలకులు,ప్రభుత్వం ధరలు పడిపోయిన ప్పుడు మాత్రం రైతులను ఆదుకోవడానికి కనుచూపుమేర ఎవరు కానరారని విమర్శించారు.ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోటానికి మార్కెట్టుకు తీసుకువస్తే,గిట్టుబాటు ధర లేకపోవడం మద్దతు ధర రాకపోవడంతో రైతుల పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటు అన్న చందంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.దానికి తోడు 10శాతం కమిషన్,జాక్ పాట్ విధానం రవాణా ఖర్చులు పెరిగిన కూలీల రేట్లు రైతుకు శిరోభారంగా మారింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి టమోటో రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో యువశక్తి ఫౌండేషన్ టమోటా రైతులు అండగా పోరాటం సాగిస్తుందని కలిచెట్ల రెడ్డి గణేష్ స్పష్టం చేశారు.

## పాస్‌పోర్ట్ పోయినది

బత్తల వెంకటేశ్వర్లు S/O బత్తల రామాంజనేయులు డోర్ నం. 5/103-ఏ, గరుగుపల్లె, పెమ్మడపల్లి, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా., ఆంధ్ర ప్రదేశ్. అనే పేరు గల పాస్ పోర్ట్ నంబర్: N 3273157 రాయచోటి బస్టాండ్ నుండి గరుగుపల్లెకు పోవుటకు బస్టాండ్ లో ఉండగా పోయినది. ఎవరికైనా దొరికినచో ఈకింది నెంబర్ 7207251440కు తెలియజేయ గలరని కోరుచున్నను.

# పీలేరులో హజరత్ మహబూబ్ సుభాహని వారి ఉరుసు ఉత్సవం



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో ఈ నెల 26 27 28 తేదీలలో హజరత్ మహబూబ్ సుభాహని వారి 79వ ఉరుస ఉత్సవం జరుగుతుందని కార్యనిర్వాహకులు తెలిపారు. 26 సోమవారం గంధం,మంగళవారం, బుధవారం కవాలి పాటలు నిర్వహిస్తున్నట్లు రెండు రాత్రులు పరిస్థితి గాంచిన వారిచే పాటకచేరి జరుగుతుందని ఢిల్లీకి చెందిన బేబీ వర్షియా, రిహాన్ అలీ సాహెబ్, నీరజ్ కు చెందిన అషాద్ సవేరి లచే పాట కచేరి జరుగుతుందని ఈ కార్యక్రమానికి తిరుపతికి చెందిన ప్రభుత్వ ఖాజీ హజరత్ పీర్ సయ్యద్ షా , షఫీ అహ్మద్ ఖాదరి వారిచే గంధం ఊరేగింపు జరుగుతుందని కమిటీ సభ్యులైన కే ఇంతియాజ్, మోదీన్ భాష బుజ్జు, షేక్ సయ్యద్ బాషా గాంధీ, కె ఎస్ సయ్యద్ ఆరిఫ్, ఎన్ షాకిరుల్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ ఉలసపల్లి గంగమ్మ జాతర

## - హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,కనసానివారిపల్లి గ్రామం కొండ తూర్పులో వెలసిన శ్రీ ఉలసపల్లి గంగమ్మ జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఈ జాతరకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం సిద్ధారెడ్డిగారి పల్లి,ఎగువపల్లి, దిగవపల్లి నల్లగుట్ల హరిజనవాడ,నల్లగుట్లపల్లిల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జరుగుతోందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతని స్తున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా వైకాపా నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు ఎంపీటీసీ ఆనంద్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు అమరనాథ్ రెడ్డి,భార్గవ్ రెడ్డి,అశోక్ రెడ్డి,శంకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రవి చంద్రారెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,సుధాకర్,బద్రి,బాబురెడ్డి, ఆర్.బయ్యారెడ్డి,సీ.వెంకటరమణ,సి.కృష్ణమూర్తి,ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గవర్నర్‌చే ప్రశంసలు అందుకున్న మామిడి వాసంతి




**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని ఉప్పరపల్లి, సాయి నగర్ గ్రామానికి చెందిన మామిడి ఓబులరెడ్డి కుమార్తె మామిడి, వాసంతి విద్యార్థిని, పులివెందుల జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ ఇంజనీరింగ్ యూనివర్సిటీలో 2023-24, సం, గాను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సులో యూనివర్సిటీలో ప్రథమ స్థానం గ్రేడ్ 9,,2 ఉత్తీర్ణత సాధించడంతో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శనివారం రాత్రి అనంతపురం జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ ఇంజనీరింగ్ యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ ప్రశంసలు అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థిని వాసంతి ఆదివారం ఉప్పరపల్లి గ్రామం సాయి నగర్ లో తన నివాసంలో మాట్లాడుతూ మాతల్లిదండ్రులు కృషి పట్టుదల వల్లే రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకోవడం జరిగిందని అన్నారు యూనివర్సిటీ అధ్యాపకులకు మండల వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైభవంగా ఇరుగులమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని మూలపల్లె క్రాస్ సమీపాన వెలిసిన గ్రామదేవత ఇరుగులమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు బోనాలు సమర్పించారు ఈ



సందర్భంగా ఆలయ పూజారి రమణ మాట్లాడుతూ అమ్మవారి తిరుణాల సందర్భంగా గణపతి పూజ, మహా పుణ్యావాచనం పంచామృత అభిషేకాలు వంటి పూజలు చేసి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని తెలిపారు.





# మహానాడును విజయవంతం చేయండి : కస్తూరి విశ్వనాథ నాయుడు



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం రంగంపల్లి వడ్డేపల్లి గ్రామం నందు టిడిపి కార్యకర్త మదనపల్లి రవి ఆధ్వర్యంలో కార్యకర్తల మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కస్తూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే మన నాయకుడు చంద్రబాబు నాయుడు గారు సీఎంగా కొనసాగాలని కడపలో 27.28.29 తేదీలలో జరగబోయే మహానాడుకు పుల్లంపేట మండల టిడిపి మండల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విశ్వనాథ నాయుడు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మదనపల్లి రవి విశ్వేశ్వర్ నాయుడు నూకల పనిష్ కుమార్. గాదెల రమణ. అజయ్ బాబు, మురళి రెడ్డి మండల లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కళాకారులకు ఒంటిమిట్ట దేవస్థానంలో వసతులు కరువు : ఇబ్బందుల్లో కళాకారులు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయంలో తాళాలు భజన కోలాటం నృత్య కార్యక్రమాలు చేస్తున్న కళాకారులకు ఎలాంటి కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నమయ్య జిల్లా జానపద కళాక్షేత్రం జిల్లా అధ్యక్షుడు సాంబశివ పేర్కొన్నారు ఒంటిమిట్టలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వివిధ జిల్లాలు గ్రామాల నుండి వచ్చిన కళాకారులకు వసతులు లేని కారణంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఎండ ఎండుతూ వానకు తడుస్తూ ఎక్కువ ప్రయాస పడాల్సి వస్తుందని ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని అప్పటిలో అధికారులు మీ సమస్య త్వరలో పరిష్కరిస్తామని మాట ఇచ్చి నేటికీ ఇచ్చిన మాటపై ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కళాకారులు గుర్తించి కనీస వసంతం ఏర్పాటు చేసి మమ్మల్ని గుర్తించాలని కళాకారులకు బస్ ఛార్జీలు భోజన



వసతులు కల్పించడం లేదని కనీసం గుర్తింపు కూడా లేదని దేవుడి మీద ప్రేమతో కలలను నమ్ముకుని దేవుడు ముందుట మా కలలను ప్రదర్శిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భజన కళాబృందం సభ్యులు వెంకటసుబ్బయ్య, కడప నాగయ్య, సుండుపల్లి వెంకట సుబ్బమ్మ, విపురాపురం చెన్నమ్మ, కిట్టమ్మ, నరసింహులు, పెంచలయ్య,రవి పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన, గండికోట గుల్జార్ భాష

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని ఎర్రబల్లిలో శనివారం ఓ శుభకార్యానికి విచ్చేసిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మాజీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మైనార్టీ నాయకులు గండికోట గుల్జార్ భాష మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేశారు. అనంతరం గండికోట గుల్జార్ భాష మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో రాజంపేట మండలంలోని పలు సమస్యలపై చర్చించామని ఆయన తెలిపారు. ఈ చర్చల్లో భాగంగా గుల్జార్ భాష మాట్లాడుతూ.. ముఖ్యంగా అన్నమయ్య డ్యామ్ తెగిపోయి కొన్ని ఏళ్లు గడుస్తున్నా కూడా ఇంతవరకు కట్టకపోవడం వలన నీరు వృధాగా పోవడం వలన చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ రైతుల బోర్లు ఎండిపోయి నీరు లేని పరిస్థితి ఏర్పడిందని అలాగే మండలంలోని చుట్టుపక్కల కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మైనార్టీ సంక్షేమానికి కృషి చేయాలని ఆయన మంత్రికి వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి ఈ సమస్యలన్నిటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్ అల్తాఫ్, దౌలత్



భాషా, నజీర్ భాష, జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో బదిలీలపై రచ్చ రచ్చ

## -ఉన్న తాధికారులకు పిర్యాదు

## -అధికార పార్టీ నాయకులకు తలనొప్పులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో బదిలీలపై కొంతమంది అధికారులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఒక మహిళా అధికారిణి ఎటువంటి ఉత్తర్వుల లేకుండా తాను చేరింది ఆరు నెలలు వ్యవధిలోని డిప్యూటేషన్ పై బదిలీ చేయడం పట్ల ఆ మహిళా అధికారి జిల్లా సర్వోన్నత అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అనతి కాలంలోనే పలు రకాల అవినీతి ఆరోపణలున్న ఒక కంప్యూటర్ స్థాయిలో పనిచేస్తున్న వ్యక్తిని ఓబులవారిపల్లెకు బదిలీ చేస్తే అతనిని మరల కోడూరు తాసిల్దార్ కార్యాలయంలోని వేయడం పట్ల మహిళా అధికారి జిల్లా డిఆర్ఓ కు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా కంప్యూటర్ లో పనిచేస్తున్న ఆ ఉద్యోగి పలు రకాల ఎన్నికల నిధులను దుర్వినియోగం చేసినట్లు కూడా అతనిని బలపరుస్తూ కోడూరు ప్రాంతంలోనే వేసుకోవడం ఈ విషయాన్ని అధికార పార్టీకి చెందిన నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అయితే తాను ఆరు నెలలు వ్యవధిలోనే డిప్యుటేషన్ వేయడం పట్ల మహిళా అధికారి అలకబూని డిప్యూటేషన్ పై వెళితే ఎన్నికల నిధులు యదేచ్ఛగా మాఫీ చేసుకోవచ్చని మహిళా అధికారిణీ ని బదిలీ చేస్తున్నారని కూడా పలువురు మండలంలో అనుమానాలను రేకెత్తిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రైల్వేకోడూరులోని తాసిల్దార్ కార్యాలయంలో బదిలీల వ్యవహారంలో పలు రకాల అవినీతి పనులు బయటపడకుండానే రహస్య ఒప్పందంతో బదిలీలు కాకుండా చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మహిళ అధికారికి అన్యాయం జరిగితే కుల సంఘాలు భారీ ఎత్తున కార్యాలయం వద్ద ధర్నాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు విలేకరులకు తెలియ వచ్చింది.

# తిరునాళ్లు సంస్కృతి సంప్రదాయాలుకు ప్రతీకలు

మాధవరం గ్రామం మూల గంగమ్మ తిరుణాల సందర్భంగా పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు ఇచ్చిన విందులో శ్రీకాంత్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** తిరునాళ్ళు తెలుగు సంస్కృతి సంప్రదాయాలుకు ప్రతీకలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి మండలం మాధవరం గ్రామం మూల గంగమ్మ తిరుణాల సందర్భంగా పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇచ్చిన విందులలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, సైకం రమేష్ రెడ్డి,దివాన్, మాజీ ఎంపిటీసీ గంగిరెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఏకిల నాయుడుల కుటుంభాలతో శ్రీకాంత్ రెడ్డి మమేకమై, వారు ఆత్మీయ, ప్రేమాను రాగాలతో ఇచ్చిన విందులను స్వీకరించారు.గురికాని వాని వాండ్లపల్లె లోఎంపిటీసీ కశినేని నాగవేణి విశ్వనాథ నాయుడు , కార్యకర్తలునాగార్జున నాయుడు,మనోహర్‌నాయుడు,పేయలవాండ్లపల్లెలోభాస్కర్‌నాయుడు రామ్మోహన్‌నాయుడు,మల్లేష్‌నాయుడు, కదిరప్ప నాయుడు, పాలెంవాండ్లపల్లె లోఎంపిటీసీసహదేవమ్మరామ్మోహన్‌నాయుడు లు ఇచ్చిన విందులలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో వైఎస్ఆర్ సిపి నాయకులు భుట్టో, ఖలీల్, షబ్బీర్, కదిరీపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# చౌడేశ్వరీ దేవీ కరుణా కటాక్షాలు ప్రజలందరికీ లభించాలి

– గాలివీడు మండలం పూలుకుంట బోరెడ్డిగారిపల్లె గ్రామంలోని చౌడేశ్వరీ దేవీ తిరుణాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చౌడేశ్వరీ దేవీ కరుణా కటాక్షాలు ప్రజలందరికీ లభించాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.గాలివీడు మండలం పూలుకుంట బోరెడ్డిగారిపల్లె గ్రామంలోని చౌడేశ్వరీ దేవీ తిరుణాల సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజలు గావింపచేసి తీర్థ ప్రసాదాలుఅందించిసత్కరించారు. ఈ సందర్భంగాశ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో రైతులు, ప్రజలు సుభిక్షంగా , సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎంపిటీసీ గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ దేరంగుల నారాయణ, నాయకులు వెంకట నారాయణ రెడ్డి, మహాదేవ పల్లె వెంకటాద్రి, వేములనారా యణ, గడ్డం ప్రతాప్ రెడ్డి తదితర వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానుల నివాసాలకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి విందు కార్యక్రమాలలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగ భూషణ్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సర్పంచ్ లు దేరంగుల నారాయణ, కామసాని చెన్న కేశవరెడ్డి, ఉమాపతి రెడ్డి, మండల మైనారిటీ విభాగం కన్వీనర్ మన్సూర్,వైసీపీ నాయకులు వెంకట నారాయణరెడ్డి,మాజీవాటర్ షెడ్ చైర్మన్ మహదేవ రెడ్డి, సుబ్బారెడ్డి,అరవ జనార్దన్ రెడ్డి, గడ్డం ప్రతాప్ రెడ్డి,వాటర్ షెడ్ చైర్మన్ రమణా రెడ్డి, ఖాదర్ వలీ, నల్లా బత్తుని వెంకటరమణా రెడ్డి, మిట్టపల్లి క్రిష్ణా రెడ్డి, కుడుముల బయా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిప్పిలి బిలివర్స్ ఈష్టన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

– హాజరైన వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏడాది క్రితం ఉన్న పరిస్థితులు నేడు లేవని,నాడు అన్ని పథకాలు అందరికి అందడం జరిగిందని నాటికి,నేటికి తేడా మీరే గమనించాలని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.దైవం మీకు సేవ చేసే భాగ్యం కల్పిస్తే మీసేవలో తరిస్తానని మదనపల్లె మండలం చిప్పిలి బిలివర్స్ ఈస్టన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం నిస్సార్ అహమ్మద్ అన్నారు. పాస్టర్ సుధాకర్ ఆహ్వానం మేరకు చిప్పిలి బిలివర్స్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ప్రార్థన వేడుకలకు పెద్ద సంఖ్యలో క్రిస్టియన్ సోదరి,సోదరులు హాజరయ్యారు.ప్రార్థనలకు హజరైన వారందరి తోనూ నిస్సార్ అహమ్మద్ మాట్లాడారు.అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో అందరూ నడవా లని ఆకాంక్షించారు.సేవ చేసే భాగ్యం వస్తే అందరికీ అందుబాటులో వుండి సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటానని భరోసా నిచ్చారు.ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళి శాంతికి చూపేదారులని కీర్తించారు.ప్రజలపై ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ చంద్రశేఖర్, రిచర్డ్, చంద్ర, తంబు,మయూర్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మునిశేఖర్,నర్సింహులు,నూర్,ఈశ్వర్ నాయక్, కొత్తపల్లి మహేష్, శారదారెడ్డి, నాగమణి, శంకర్ నాయక్, మల్లికార్జున రెడ్డి, చరణ్, క్రైస్తవ సోదరి,సోదరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో వైఎస్ఆర్‌సిపిని బలోపేతం చేద్దాం

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సమిష్టి కృషితో వైఎస్ఆర్ సిపి ని బలోపేతం చేద్దామనివైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జెడ్ పి మాజీ వైస్ చైర్మన్‌దేవనాథరెడ్డిలు అన్నారు. చిన్నమండెం మండలందిగువగొట్టివీడు గ్రామం దిన్నెమీద పల్లెకు చెందిన వైఎస్ఆర్ సిపి యువ నాయకుడుభైరవ నాథ రెడ్డి ఇచ్చిన విందులో శ్రీకాంత్ రెడ్డి, దేవనాథ రెడ్డి లు పాల్గొన్నారు. గ్రామంలోని వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో మమేకమై వైఎస్ఆర్ సిపి బలోపేతంపై శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డిలు చర్చించారు.ఈకార్యక్రమంలో మాజీ సింగల్ విండోఅధ్యక్షుడుగోవర్ధన్‌రెడ్డిసర్పంచ్ రాజమ్మ, సంబేపల్లె వాసుదేవ రెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకులు మోహనరెడ్డి, రామమోహన్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, గురుమూర్తి,మల్‌రెడ్డి,వెంకటరమణ, భూషణ్,రమణ,కంబళ్లరమణ, వెంకటేష్, జనార్దన గురుమూర్తి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# 3వ రాష్ట్ర కౌన్సిల్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిశనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్రకౌన్సిల్‌మహాసభలపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 5వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్ర కౌన్సిల్ మహాసభలకు ఉద్యోగులందరు పాల్గొని విజయవంతంచేయాలన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. గతంలో ఉద్యోగులుపలుసమస్యలతోఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఉద్యోగి ప్రశాంతంగా తమవిధులు నిర్వహించు కుంటున్నారన్నారు.

# మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కస్తూరి
# ప్రముఖ వ్యాపారవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కడప నియోజకవర్గం కడప పట్టణం నందు ప్రతి ఏటా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగ లాంటిది జరుగుతున్న లిమహానాడు ఏర్పాట్లను ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమా మహేశ్వర రావుతో కలిసి మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు మరియు వ్యాపారవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడుఈ కార్యక్ర మంలో కస్తూరి విశ్వనాధ నాయుడు తో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# సాయుధ బలగాలకు మద్దతుగా తీరంగా ర్యాలీ : జాతీయ భద్రత కొరకు ప్రజల భాగస్వామ్యం





**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేటలోని ఎస్బిబివిడి పాఠశాల నుండి శివాలయం వీధి గుండా పుల్లంపేటలోని అన్ని వీధులు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో భారత సాయుధ బలగాలకు మేము అండగా ఉంటామని తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పహల్గం దాడి అనంతరం ఆపరేషన్ సింధూరి పేరు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో త్రివిధ దళాలు మన శత్రుదేశం అయిన పాకిస్తాన్ లోని శత్రు స్థావరాలపై ప్రపంచం ఎవరు పోయే విధంగా దాడి చేయడం తీవ్రవాదుల స్థావరాలను మట్టు పెట్టడం జరిగిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో



కొద్దిమంది సైనికులు మన వైపు నుండి కూడా పరమపదించడం జరిగింది మొత్తం మీదగా ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న వేల భారత సాయుధ బలగాలకు మేము అండగా ఉంటామని జాతీయ భద్రత కొరకు ప్రజల భాగస్వామ్యం తో ప్రతి మండల కేంద్రంలో అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఈ తిరంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట బిజెపి మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ఎన్ పరమేష్, కిరణ్ కుమార్, రాజారెడ్డి, శంకర్రాజు, పుల్లారెడ్డి, సుబ్బయ్య, పుల్లంపేట పుర ప్రముఖులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సౌమ్యనాథ స్వామి ఆలయంపై టీటీడీకి ఎందుకు చిన్న చూపు..?



- జిల్లాలోనే ఎంతో చరిత్ర కలిగిన ఆలయం
- కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి
- నాడు ప్రతి శనివారం ఆలయం లోపల అన్నదానం చేసేవారు
- నేడు వసతుల కొరతతో వచ్చిన భక్తుల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు
- టీటీడీలో విలీనం చేసినప్పటి నుండి ఉన్న వసతులు కట్ అభివృద్ధి అంటే అదీ లేదు
- జూలై 4నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాల ప్రారంభం

**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా లోనే శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం నకు ప్రత్యేక గుర్తింపు ఉంది . ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయం నందు సౌకర్యాల కొరక తో నిత్యం వచ్చే భక్తుల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామిగా శ్రీ సౌమ్య నాథ స్వామి జిల్లా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎంతో ప్రాచుర్యం పొందిన ఆలయం. నిత్యం వందల మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటూ ఉంటారు. 11వ శతాబ్దంలో నిర్మించిన అతి పురాతన ఆలయముగా ప్రాచుర్యంలో ఉంది. ఈ ఆలయం నాకు అన్నమాచార్యులు వచ్చి స్వామి పై కీర్తనలు కూడా పాడినట్లు చరిత్ర. నారద ముని ఏ ఆలయంలో దేవతలచే స్వామివారిని ప్రతిష్టింప చేసినట్లు ప్రత్యేక ఆనవాళ్లు కూడా కలిగే ఉండడం మీ ఆలయం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుస్తుంది. ఇక్కడ స్వామి వారు అభయహస్తం తో భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామిగా కొలువై ఉంటారు. మనసులో ఏదైనా కోరిక అనుభవం గర్భగుడి చుట్టూ 9 ప్రదక్షిణలు చేస్తే ఆ కోరిక అతి త్వరలోనే నెరవేరుతుందని, నెరవేరిన తర్వాత గర్భగుడి చుట్టూ 108 ప్రదక్షిణలు చేయడం ఇక్కడ ఆనవాయితీ ఉంది. గతంలో ఈ ఆలయం నందు కమిటీ ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు ప్రతి శనివారం ,ఆదివారం ఎటువంటి అసౌకర్యం కలగకుండా మధ్యాహ్నం సమయంలో వారికి తీర్థప్రసాదాలు, మంచినీటి వసతి, అన్నదాన వితరణ కార్యక్రమాలు చేపట్టేవారు. శనివారం మరియు ఆదివారం ఈ ఆలయంలో వందల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుంది, జిల్లా నుండే కాకుండా ఇతర దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు ఇక్కడికి వస్తుంటారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ ఆలయంలో తమ ఆధీనం లోనికి తీసుకోవడం జరిగింది. ఆ సమయంలో ఆలయ ఇంకా అభివృద్ధి జరుగుతుందని స్థానికంగా ఉన్న ప్రజలు, నాయకులు, భక్తులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ అందరూ ఆశించిన విధంగా సౌమ్య నాథ స్వామి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఎటువంటి చేపట్టకపోవడంతో ప్రజలు, నాయకులు ,భక్తులు ఆలోచనలో పడ్డారు. నాడు ఉన్న అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా టీటీడీ వారు తొలగించడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తెలియజేయ ఇబ్బందులు అన్నీ కావని వారు అంటున్నారు. ఆలయాలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే తిరుమల తిరుపతి దేవస్థానం నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ అభివృద్ధికి దోహదం చేయడం లేదు అని స్థానికంగా ఉన్న వారు అంటున్నారు. చిన్నచిన్న ఆలయాలను అభివృద్ధి చేసే టిటిడి అధికారులు, ఈ ఆలయం నిత్యం భక్తులతో కిట కిటాడుతూ ఉంటుంది, ఆటువంటి ఆలయం ను ఎందుకు చిన్న చూపు చూస్తున్నారు అర్థం కాని పరిస్థితి. ఏడాది జులై 4వ తేదీ నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో మాత్రం పది రోజులు హడావిడి చేసి, అనంతరం ఆలయం సౌకర్యా ల గురించి పట్టించుకోవడంలో టిటిడి విఫలమయింది అని స్థానికంగా ఉన్న నాయకులు ప్రజలు అంటున్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి ఇకనైనా తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ మరియు అధికారులు దోహదం చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లింపు ఎప్పుడో..?



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల కూలీలకు సుమారు ఆరు వారాలు గడుస్తున్నా వేతనాలు చెల్లించకపోవడంపై కూలీలు ఆకలి కేకలు వినిపిస్తున్నారు. తంబళ్లపల్లె మండలంలో వేసవి కాలంలో ఆర్‌ఎన్ తాండా, కొటాల, గంగిరెడ్డిపల్లి, కోటకొండ, ఎగువ, దిగువ తాండాలు, రెడ్డి కోట, కుక్క రాజు పల్లి, దిగువ పాలెం, గుండ్లపల్లె, రేణిమాకులపల్లి, ఎద్దుల వారి పల్లె, తోబాటు పలు గ్రామాల నుండి కూలీలు ఉపాధి కోసం మామిడి కాయలు, టమోటా మండీలు, బేల్దారు పనులకు బెంగళూరు, తిరుపతి, దామలచెరువు, మదనపల్లె, పట్టణాలకు దినసరి వలస కూలీలుగా వెళ్లేవారు. ఈ యేడాది ప్రభుత్వం కరువు మండలాలలో వలసల నివారణకు 50 రోజులు అదనపు పని దినాలు పెంచి ఉపాధి అధికారులు , క్షేత్ర సహాయకులు చేత గ్రామాల్లో అవగాహన కల్పించి వలసలు నివారించి స్థానికంగా పని కల్పించడానికి సంకల్పించారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు సమీక్షలు జరిపి ఉపాధి పనులు జరిగేలా ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకుమండల స్థాయి అధికారులు, ఉపాధిక్షేత్రసహాయకులు కూలీలకు పనులపై అవగాహన పెం చారు. మండలంలోని 21 పంచాయతీలలో కూలీలు ఎర్రటి ఎండలో సైతం ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గత ఐదు వారాల కు పైగా సుమారు 1500 నుండి 1800 మంది కూలీలు పనులు నిర్వహించగా వారికి సుమారు రూ 40 లక్షలు పైగా వేతనాలు చెల్లించాల్సి ఉంది. ఈ వేసవి కాలంలో కూలీలకు ఎలాంటి ఆదాయ వనరులు లేక ఉపాధి హామీ పనులే జీవనోపాధిగా ఎంచుకున్న కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు ఉపాధి హామీ అధికారులను నిలదీ స్తున్నారు. పనులు చేసేంతవరకు ఉదరకొట్టి నేడు మాకు వేతనాలు చెల్లించకపోతే మేము పస్తులతో గడపాలాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తంబళ్లపల్లె మండలం కరువు ప్రాంతంగా ప్రకటించడం తోపాటు అద నంగా 50 రోజులుపని దినాలు పెంచడం హర్షణీయమే అయితే 45 సెంటీగ్రేడ్ ఎండ వేడిమి కి తట్టుకొనిపనులుచేసిన కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని సకాలంలో బిల్లులు చెల్లించకపోతే కడుపు చేతపట్టుకుని షరా మామూలుగా పట్టణా లకు వలస బాట పట్టక తప్పదని విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన స్పందించి ఉపాధి హామీ కరువు పనులు చేసిన కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించక పోతే తంబళ్లపల్లె మండలంలో కరువు కూలీల వలస బాట పట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

# రైల్వే కోడూరు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఇంగ్లీష్ గ్రామర్, చెస్ క్రీడా



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణం నందు గ్రంథాలయం శాఖ సమ్మర్ క్యాంప్ భాగంగా గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ఆదివారము ఉపాధ్యా యులు నగేష్ విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ క్షుణ్ణంగా బోధించారని గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు అన్నారు. అనంతరం విద్యార్థులకు విజ్ఞానాన్ని పెం చేందుకువారిచేత చెస్ ను ఆడిపించి నామని ఆయన అన్నారు.అదే విధంగా మండలంలో ఉన్నవిద్యార్థులుఈఅవకాశాలను సద్వినియో గం చేసుకోవాలని అధికారి కోరారు.ఉపా ధ్యాయులు ప్రోత్సా హంతో విద్యార్థులకు క్విజ్ పోటీలు, సబ్జెక్టు పరంగా పరిక్షా పోటీ తత్వం ఉంటుందని తెలిపారు.వాటిలో గెలుపొందినవారికిప్రత్యేకంగాబహు మతులు అందజేస్తామని శ్రీనివాసులు అన్నారు.



# వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.విపై ప్రజలకు అవగాహన

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,కృషి సంస్థ ఆధ్వర్యంలో కేసీ నటరాజ్ కళాబృందం చేత వీధి ఆదివారం బి.కొత్తకోట వారపు సంతలో నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది,ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్ర స్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి,సుఖ వ్యాధులుచికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి,హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలకు కేసీ నటరాజ్ కళాబృందం వారు చక్కగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీ.హెచ్.సీ హాస్పిటల్ నుండి వైద్య అధికారి కిరణ్ కుమార్,డాక్టర్ వెం కట్రామయ్య, ఐ.సి.టి.సి కౌన్సిలర్ ఆనంద్, ఎల్.టి లక్ష్మీ కాంత్,కృషి సంస్థప్రాజెక్ట్ మేనే జర్ శ్రీనివాసులు ఓ.ఆర్.డబ్ల్యూ భారతి ఎడ్యుకేటర్స్,మంజుల ఉమాదేవి అలాగే కళాకారులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి...ప్రాణదాతలు కండి

### 27వ సారీ రక్తదానం చేసిన టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థినేత పోలి శివకుమార్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఆదివారం నాడు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏబి నెగిటివ్ రక్తం కావాలని తిరుపతి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ నుంచి సమాచారం ఇవ్వగానే వెంటనే తిరుపతికి వెళ్లి బ్లడ్ సెంటర్ నందు ఏబి నెగిటివ్ రక్తాన్ని టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా 27వ సారి రక్తదానం చేసిన పోలి శివకుమార్ ను పలువురు అభినందించారు.



# ఫ్రెండ్లీ పోలీసుకు మారుపేరు మాజీ డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి

### - హెల్పింగ్ మైండ్స్ అండ్ యూత్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఘనసన్మానం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పోలీస్ శాఖలో ఎనలేని సేవలో అందించి పదవీ విరమణ చేసిన డిఎస్పి నారాయణస్వామి రెడ్డి సేవలు చిరస్మరణీయమని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్ధిక్ పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లి కోటబడి హైస్కూల్ యూత్ కరాటే క్లబ్ నందు డి.ఎస్.పి నారాయణస్వామి రెడ్డికు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో దుశ్శాలువ కప్పి,పూలహారంతో మొమెంటో బహుకరించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్ధిక్ మాట్లాడుతూ తమ సంస్థ మొదటి కార్యక్రమ ముఖ్య అతిథిగా,మదనపల్లిలో సిఐగా,డిఎస్పీగా సేవలు అందించిన డీఎస్పీ నారాయణ స్వామి రెడ్డి ఫ్రెండ్లీ పోలీసుగా విధులు నిర్వహించిన సమయంలో మదనపల్లి బెంగళూరు బస్టాండ్ ట్రాఫిక్ నియంత్రణలో ప్రముఖ పాత్ర,కరెంటు షాక్ తగిలి గాయపడిన యువకుడిని కాపాడిన సంఘటన,పుంగనూరు రోడ్లో జర్మనీ దేశస్తుల రోడ్డు ప్రమాదంలో వ్యవహరించిన శైలి,పోలీస్ శాఖలో మరియు పేదల పాలిట ఎంతో మందికి ఆర్థికంగా సహాయం అందించిన ఆయన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.డీఎస్పి నారాయణస్వామి రెడ్డి మాట్లాడుతూ మదనపల్లితో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని,మదనపల్లిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన సంఘటనలను మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఇకపై మదనపల్లిలోనే స్థిరపడుతున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ కరాటే మాస్టర్ మణి సాయి,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ జి.కృష్ణమూర్తి,సంఘం శ్రీనివాసులు,నాగరాజ,కరాటే రమణ,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్,దినకర్,చరణ్,రష్మిక,కరాటే యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి జేమ్స్ పై తిరుపతిలో దాడి అమానుషం



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు సి కమ్మపల్లి హరిజనవాడలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్ ను కిడ్నాప్ చేసిన అగ్రకులాల విద్యార్థులు సాయి, రూపేష్ లు దళిత విద్యార్థి జేమ్స్ ను కారులో ఎక్కించుకొని కాళ్లు చేతులు కట్టేసి దారుణంగా కొట్టడం అమానుషం. అలాగే అతనిపై మూత్రం పోయ డం కూడా ఏంటని ఇలాంటి దారుణమైన సంఘటనలో జరగకుండా పోలీసు వారు చర్యలు తీసుకొని కులం పేరుతో దూషించిన నీవు అంబేద్కర్ జాతికి సంబంధించిన వాడివి అంటూ అసభ్యంగా మాట్లాడినఇలాంటి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ,చంపడానికి ప్రయత్నించిన వారి అటెంటు మర్డర్ కేసును వారిపై నమోదు చేసి ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని తిరుచానూరు ఎస్సై , సిఐ తక్షణమే చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అగ్రకులాలకు చెందిన విద్యార్థి దశలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే వీరు పెరి గే కొద్దీ అనేక అక్రమాలకు పాల్పడతారు, కనుక దళితులపై దాడులు జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోమని దేనికైనాసిద్ధమేకులాలమధ్యచిచ్చులు పెడుతున్న ఇలాంటి విద్యార్థులను వెంటనే అరెస్టు చేసి రిమైండర్ పంపాలని కోరుచున్నాము. లేని పక్షంలో తిరుపతి ఎస్పీ ని కలిసి సోమవారం లోపల చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాష్ట్ర రాకోలు చేస్తామని తెలుపుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన దళిత తలరాతలు మారలేదని ఆ ప్రభుత్వం వచ్చినప్పుడు దాడులు జరుగుతూనే ఉన్నాయి .ఈ ప్రభుత్వం వచ్చినప్పుడు దాడులు జరుగుతూనే ఉన్నాయి. మరి మాకు ఏ ప్రభుత్వం న్యాయం చేస్తుందని దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుచానూరు పోలీసు వారు దళిత యువకుడు పై జరిగిన దాడిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అటెంటు మర్డర్ కేసులు నమోదు చేయకపోతే పోలీస్ స్టేషన్ను ముట్టడిస్తామని తెలియజేస్తున్న అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోల%శీ%రెడ్డి మల్లికార్జున, భారత బహుజన సన్ రాష్ట్ర నాయకులు కూని లక్ష్మీనారాయణ, పుల్లంపేట మండల నాయకులు ముత్యాల గాజుల శీను సీనియర్ దళిత నాయకులు మన్యం బ్రహ్మయ్య ముసలికొప్ప వాసు దేవయ్య ముసలి తాటి నరసింహులు బొమ్మి నాగేశ్వరరావు కొప్పల శరన్ మొలతాటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

# అదుపుతప్పి బావిలో పడ్డ కారు : ముగ్గురు వ్యక్తులు మృతి





**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం సదుం రోడ్డులో ఘోర విషాదం చోటుచేసుకుంది. పీలేరు సిఐ యుగంధర్ తెలిపిన కథనం మేరకు కారు అదుపుతప్పి బావిలో పడిపోయిందని. ఈ ఘటనలో కర్ణాటక కు చెందిన ముగ్గురు వ్యక్తులుమృతి చెందారు. లోకేష్, చలపతి, శివన్న, సునీల్ మరియు తిప్పారెడ్డి అనే ఐదు మంది చింతామణి చుట్టుపక్కల ఉండే గ్రామస్తులు. వీరందరూ గ్రూపు గా ఏర్పడి వివాహ కార్యక్రమంలో వంట చేసే పని వృత్తిగా కలిగి ఉన్నారు. నిన్న తమిళనాడు రాష్ట్రం హొసూరులో ఒక వివాహ కార్యక్రమంలో వంట పూర్తి చేసుకొని అక్కడినుండి బయలుదేరారు. లోకేష్ వాహనాన్ని డ్రైవింగ్ చేసుకుంటూ రాత్రి సుమారుగా 12:30 గంటలకు తమిళనాడు రాష్ట్రం హొసూరు నుండి పీలేరుకు రావడానికి గాను బయలుదేరారు. ప్రయాణంలో ఉండగా వీరు సుమారుగా ఉదయం 4:15 నిమిషాల సమయంలో పీలేరు- సదుం రోడ్డులో బాలం వరి పల్లి పంచాయతీ కురవపల్లి దగ్గర డ్రైవర్ నిద్ర మత్తులో నిద్రలోకి జారుకోవడంతో రోడ్డు ప్రక్కన గల బావిలో కారు అదుపుతప్పి దూసుకుపోవడం కారులో ప్రయాణిస్తున్నఐదుగురు బావిలో మునిగిపోవడం జరిగింది .అయితే అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులైనటువంటి సునీల్ మరియు తిప్పారెడ్డి కారు వెనకాల అద్దాలు పగలగొట్టుకొని, బయటికి వచ్చి ప్రాణాలు దక్కించుకున్నారు. మిగిలిన ముగ్గురు నీళ్లలోనే మునిగి చనిపోవడం జరిగింది.

# హనుమాన్ శోభయాత్ర ఉద్రిక్తతలకు దారితీయడం దురదృష్టకరం



- పోలీసుల వైఫల్యం ప్రస్ఫుటంగా కనబడింది - బీసీహెచ్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ వ్యాఖ్యలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో శనివారం జరిగిన హనుమాన్ శోభయాత్రను అడ్డుకోవడానికి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం,కొందరు నేను గొప్ప కావాలి,పేరు రావాలనే ప్రయోజనాలు ఆశించి చేసే పనులు ఘర్షణలకు దారితీస్తాయని,పోలీసులు హిందూ సంఘాల మధ్య సమన్వయ లోపం కారణంగా మదనపల్లెలో హనుమాన్ శోభయాత్ర ఉద్రిక్తతలకు దారి తీయడం శోచనీయమని బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులుబోడెం రాజశేఖర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ నందు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పోలీసుల వైఫల్యంపైన తీవ్ర ఆరోపణలు గుప్పించారు.టూటౌన్ పోలీసులు చేసిన నిర్వాకమే ఉద్రిక్తతలకుకారణమన్నారు.హిందూసంఘాల ఆధ్వర్యం లో చేపట్టిన హనుమాన్ శోభయాత్రను పోలీసులు అడ్డు కోవడాన్ని తప్పుపట్టారు.టూటౌన్ పోలీసులు అనాలోచిత వైఖరిపై మదనపల్లె డీఎస్పీ మహేంద్ర ,అన్నమయ్య జిల్లా ఎస్పీవిద్యాసాగర్‌నాయుడు,రాష్ట్రహోం మంత్రి అనితలకు పిర్యాదు చేస్తామని ప్రకటించారు.హనుమాన్ శోభయాత్ర సందర్భంగా కార్యక్రమం మొదటి నుంచి వెన్నంటి వున్న పోలీసులు,సగంపూర్తయినతరువాతఅడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు.ఈవైఫల్యానికికారణమైన టూటౌన్ పోలీసుల అధికారులనుసస్పెండ్‌చేయాలనిడిమాండ్ చేశారు.ప్రజల కు దైవంపైన నమ్మకం సన్నగిల్లే విధంగా వ్యవహరిం చారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి,వాటికి సరిగ్గా అనుమతులు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.దైవ కార్యక్రమ నిర్వహణలో కొందరు నేను గొప్ప కావాలి, మాకు పేరు రావాలని చేయకూడదని హితవు పలికారు. మదనపల్లెలో పెద్దమనుషులను ముందర పెట్టుకుని కార్యక్రమం చేయాలని సూచించారు. దైవకార్యక్రమాన్నిపార్టీకార్యక్రమంగా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.పోలీసులు,నిర్వహకులుచేసిన పనికి దేవుడి పైననమ్మకంసన్నగిల్లేవిధంగాఉందని విమర్శిం చారు. ముఖ్యంగా టూటౌన్ పరిధిలోని కొంత మంది పోలీసులు ప్రజలకు అనుకూలంగా పనిచేయడం లేదని విమర్శిం చారు.ప్రజల పక్షనా వుండాల్సిన అధికారులు తప్పుదోవ పట్టించేవిధంగాపనిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ సమావేశంలోబిసిహక్కుల పోరాట సమితి నాయ కులురా మలింగ,రామకృష్ణ,రాజశేఖర్,చిన్నరెడ్డెప్ప, చంద్ర య్య, లక్ష్మీనారాయణ,సుబ్బయ్య,రమణ, అమర నాథ్, సుబ్బ రాజు,ఖాదర్‌వలి,కరమత్,రాజా,ఈశ్వరయ్య,రామ కృష్ణ, వాసు, లక్ష్మీ పతి,భరత్‌యాదవ్,గంగులప్పపాల్గొన్నారు.

## మేము సైతం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల నిర్వహణ



**పీలేరు మేజర్‌న్యూస్ :** మేము సైతం అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో పీలేరులోని ఏవిఆర్ పాఠశాల ఆవరణంలో ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షలకు 152 మందిహాజరు కాగా ఇందులో 25 మందికి కంటి పరీక్షలు చేయవలసి ఉంది వారిని తిరుపతి అరవింద హాస్పిటల్ పంపిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. చెన్నై కు చెందిన శంకర్ నేత్రాలయ డాక్టర్లు అరవింద్,వెంకటేశ్వర్,మురళీకృష్ణకంటిపరీక్షలు నిర్వహించారు.మేము సైతం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షహిన్షా, ఉపాధ్యక్షుడు షేక్ హసన్ భాషమాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆర్థిక స్తోమత లేని వారికి ఉడతా భక్తిగా సహకరించుటకు మేము సైతం అని స్వచ్ఛంద సంస్థ గత ఐదు సంవత్సరాలకు మునుపు స్థాపించామని కోవిడ్ సమయంలో మృతుల కుటుంబాలకు ఆదుకున్నామని తండ్రి చనిపోతే భార్య కానీ కొడుకులు కానీ బంధువులు దగ్గర రాని పరిస్థితి అలాంటి విపత్తు పరిస్థితుల్లో మేము సైతం స్వచ్ఛంద సంస్థ, మేమున్నామని ముందుకు వచ్చి ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణాలను తెగించి భార్య బిడ్డలపై ఆశలు వదులుకొని మృతులకు అంత్యక్రియలుజరిపించామనిఈసాహసానికిఅందరూ మెచ్చుకున్నారని ఆయనతెలిపారు.గత ఐదు సంవత్సరాల నుండి పేదలకు అన్నదానం, పండుగ సమయంలో ఉచిత తోపా, దుప్పట్లు, మెడికల్ క్యాంపులు, బ్లడ్ క్యాంపులు నిర్వహించామని అలాగే పెళ్లి కానీ పేద బిడ్డలకు ఆర్థిక సహాయం అందించామని దాదాపు ఇలాంటి 120 క్యాంపులు నిర్వహించామనిషేక్‌షాహెన్ష,హసన్‌భాషతెలిపారు. ఈ కార్యక్రమంలో మోదిన్ భాష (బుజ్జి), షాజహాన్ ,హైదర్ వల్లి, రియాజ్, దామోదర్, సయ్యద్ ఖాన్, ఆదిల్ ఖాన్, జావీద్, షమా, శోభ నిర్వహించారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం చిన్నమండెం మండలం, జల్లావాండ్లపల్లె గ్రామానికి చెందిన రామచంద్ర నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులకు రామచంద్ర పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జాంబవంత స్వామి తిరుణాల మహోత్సవంలో బత్యాల





**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్ :** ఆదివారం నాడు రైల్వేకోడూరు పట్టణంలో జరిగిన శ్రీ జాంబవంత స్వామి తిరుణాల మహోత్సవం లో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా వేద పండితులు వేదమంత్రాలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వామివారితీర్థప్రసాదాలుఅందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు ముందుగా మేళ తాళాలతో బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీలనాయకులు,కార్యకర్తలుఇంకా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యాలయంలో మండల పార్టీ కమిటీల ఏర్పాటు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :**

రైల్వేకోడూరు భారతీ యజనతా పార్టీ కార్యాలయంలో మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరుగింది.కమిటీలో అన్ని వర్గాలకు, సామాజిక సమీకరణలు దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ నిర్ణయించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రత్యేక పరిశీలకులుగా గౌరవ అడ్వకేట్ వై, సురేష్ రాజు సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.కన్వినర్ గడ్డం చంగల్ రాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతం విషియంలో అన్నమయ్య జిల్లాలో కోడూరు ను అగ్రస్థానంలో నిలపాలని తగు సూచనలు చేశారు.అనంతరం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ పార్టీ సిద్ధాంతం గురించి విపులంగా వివరించారు, రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు బిజెపి పట్ల మరింత ఆకర్షితులౌతున్నారని వివరించారు,చివరిగా మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ కొత్తగా నియమితులైన పదాధికారులకు, సీనియర్ నాయకులకు, బిజెపి శ్రేణులకు, మరియు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మిట్స్ ఈఏపీసెట్ -2025 నమూనా పరీక్షా ఫలితాలు విడుదల

– టాప్ టెన్ మార్కుల విద్యార్థుల జాబితా ప్రకటన



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారు ఆన్లైనులో (ఈఏపీసెట్) ప్రాక్టీస్ పరీక్ష - 2025ను విద్యార్థులకు ఈ నెల 11వ తేదీన నిర్వహించారు.ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ విడుదల చేశారు.షేక్ సబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గుర్రంకొండ విద్యార్థికి అధ్యధికంగా 134 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించినట్లు ఆయన తెలిపారు.సి.రాంచరణ్ శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ్ జూనియర్ కళాశాల మదనపల్లెకు 132 మార్కులు,డి.సయ్యద్ సోహైల్ శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ్ జూనియర్ కళాశాల మదనపల్లెకు132 మార్కులు,టి.హరీష్ శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ్ జూనియర్ కళాశాల మదనపల్లెకు 129 మార్కులు,వి.మధు చరణ్ శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల మదనపల్లెకు 123 మార్కులు,షేక్ యాదుల్లా శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ్ జూనియర్ కళాశాల మదనపల్లెకు 114 మార్కులు,బి.వెంకటేశ్వర్లు, నారాయణ జూనియర్ కళాశాల అనంతపూరుకి 112,వి.టాగోర్,శ్రీ వెంకట రెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల మదనపల్లెకు 110 మార్కులు,సయ్యద్ మహమ్మద్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల గుర్రంకొండకు 108 మార్కులు మరియు ఎం.శ్రీ లిఖిత నారాయణ జూనియర్ కళాశాల తిరుపతికు 105 మార్కులు లభించి టాప్ 10లో నిలిచారని,వీరికి నగదు బహుమతి అందజేస్తామని ఆయన అన్నారు.మొత్తం 1629 మంది ఈ పరీక్షలో హాజరయ్యారని వీరి ఫలితాలను కళాశాల వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.మిట్స్ఏసి.ఇన్ లో పొందుపరిచామన్నారు.ఫలితాల విడుదల కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్,పి.ఆర్.ఓ మారుతీ ప్రసాద్, రియాజ్ అలీలు పాల్గొన్నారు.ఆన్లైన్ పరీక్షను విద్యార్థులకు ఏవిధంగా ఉంటుందో,సరయిన సమయంలో విద్యార్థులు పరీక్షను ఎలా నిర్ధేశించగలరో తెలియుటకు విద్యార్థులకు ఈ సదావకాశాన్ని మిట్స్ కళాశాల వారు మరొకసారి మే 19వ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు విద్యార్థుల ఇంటి నుంచే కంప్యూటరులోగాని,లాప్ టాప్,మొబైల్,టాబ్ మొదలైన వాటిలో మేము అందజేసే లింక్‌ద్వారా పరీక్షను వ్రాయవచ్చునన్నారు.పరీక్ష లింకును పరీక్షకు 10 నిమిషాల ముందు వాట్స్ అప్ గ్రూపులో పంపించడం జరుగుతుందన్నారు.ఈ పరీక్షకు ఎటువంటి రుసుము లేదని,ఇంటర్ ఏం.పీ.సి రెండవ సంవత్సరము విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులన్నారు.ఇతర వివరాలకు 8712655132/8712655134/8712655138/9100601116 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పేదరిక నిర్మూలనకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి - రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమిప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలనుగుర్తించివారందరికీ సంక్షేమ పథకాలుఅందజేయడంజరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించేపథకాలనుపేదలందరూ సద్వినియోగంచేసుకొనిఆర్థిక అభివృద్ధి చెందాల న్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలనుమంత్రి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడి కక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా నల్లవీర గంగమ్మ తిరుణాల



**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని సిద్దవరం పంచాయతీ గాజుల పల్లిలో వెలసిన గ్రామ దేవత నల్లవీర గంగమ్మ తిరుణాల ఆదివారం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామ పురోహితులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకము చేసి, తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు. రాత్రి అమ్మవారు బాణాసంచా వేడుకలతో, కోలా టాలతో గ్రామ ఊరేగింపు గ్రామ వీధులలో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు అనంతరం అమ్మవారికి ధీలు - బోనాలు మొక్కుబడులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహన యజమానులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : సీఐ హేమ సుందర్ రావు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో గత రెండు రోజులుగా రైల్వేకోడూరు అర్బన్ సీఐ హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై, హెల్మెట్ ధరించని వారిపై తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించడం జరిగింది. సిఐ హేమ సుందర్ రావు మాట్లాడుతూ రైల్వే కోడూరు మండల,పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు మరియు ఇతర వాహనాలకు సంబంధించి పత్రాలు, లైసెన్సులు ముఖ్యంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన, మైనర్లకు వాహనాలు నడిపిన, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాగే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి వాహనాలను నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినమైన చట్టపరంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఆకిఫ్ ,సురేంద్ర, సుధాకర్ రాజు మొదలవారి పాల్గొన్నారు.

## గుర్రంకొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే.రఘురాం



**గుర్రంకొండ, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా లోని గుర్రం కొండ ఎస్ఐగా కే.రఘురాం ఆదివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఇటీవల ఎస్ఐల బదిలీలు నిర్వహించడం తెలిసిందే. బదిలీలలో భాగంగా గతంలో గుర్రంకొండ ఎస్సైగా పనిచేస్తున్న మధురామ చంద్రుడు రాయచోటికి బదిలీ అయ్యారు. ఆయనస్థానంలోకే.రఘురాంబాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకుతాను శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.ప్రజలు తమ సమస్యలు ఏవైనాఉంటే నేరుగా సంప్రదించాలని చెప్పారు.

# నీళ్ళు ఇచ్చి పుణ్యం కట్టుకోండి మహాప్రభో



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలోని సోమవారం పంచాయతీ వడ్డేపల్లి లో గత నెల రోజుల నుండి నీటి ఎద్దడి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. మండలంలో ఇసుక ను అక్రమార్కులు విపరీతంగా తోలడంతో తమకు నీళ్లు కరువయ్యాయని ఇకనైనా ప్రభుత్వం స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి తమకు త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని వారు తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన వారు పట్టించుకోలేదని వారు వాపోయారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి తమకు నీటి సమస్య లేకుండా చూడాలని వారు కోరారు.



**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**